# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

## అధికార నివేదిక

## OFFICIAL REPORT

శుక్రవారం, ఫిబ్రవరి 17, 2012

13 వ శా. స. IX సమావేశం, వాల్యూం -- I నంబరు -- 4

శక సంవత్సరం – 1933, మాఘం –28

**FRIDAY, THE 17th FEBRUARY, 2012**

**13 L.A. IX SESSION, VOL— I No. - 4**

**28 - Magh, 1933 - S.E.**

#

శాసన సభ సచివాలయం

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| ఉప సభాపతి | : | శ్రీ మల్లు భట్టి విక్రమార్క |
| కార్యదర్శి | ః | శ్రీ ఎస్. రాజ సదారాం |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ డి. నర్సింహులు<br>శ్రీమతి వి.గిరిజాసుందరి<br>శ్రీ కె. సత్యనారాయణ రావు<br>శ్రీ జి. వెంకటకృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీ వి. నరసింహాచార్యులు<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ జె. రామలింగేశ్వర రావు<br>శ్రీ ఎల్. తిరుమల రావు<br>శ్రీ హెచ్. ఎ. షఫీ<br>శ్రీ ఎం. విజయ రాజు<br>శ్రీ వి. రమేష్ కుమార్<br>శ్రీ పి. వి. సుబ్బారెడ్డి<br>శ్రీ టి. బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్<br>శ్రీ సూరజ్ బహదూర్<br>శ్రీ కె. రాజ్ కుమార్<br>శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీ ఎస్. రామ నరసింహం |

చీఫ్ రిపోర్టర్ : శ్రీ బి.ప్రభాకర్ రావు

-------------

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ చర్చలు

## అధికార నివేదిక

## ( 13వ శాసన సభ )

## (9వ సమావేశం : నాల్గవ రోజు)

## శుక్రవారం, ఫిబ్రవరి 17, 2012

## సభ ఉ. గం. 9.00 లకు ప్రారంభమైనది

## ( గౌ. సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు )

----------

# విషయ సూచిక

1. సభా కార్యక్రమం

వాయిదా తీర్మానాల అనుమతి గురించి

2. సభా కార్యక్రమం

వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)

3. ప్రభుత్వ తీర్మానం

టి.ఆర్.ఎస్. సభ్యుల ఒక్క రోజు సెస్పెన్షన్ గురించి

4. సభా కార్యక్రమం

గవర్నరుగారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ

5. 2012-2013 ఆర్థిక సంవత్సరానికి వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) సమర్పణ

(అనుబంధం తెలుగు, ఇంగ్లీషు)

------------

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## శుక్రవారం, ఫిబ్రవరి 17వ తేదీ , 2012

....

ఉ.9.00

(సభ ఉదయం 9.00 గంటలకు ప్రారంభమైంది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

ఉ.

## సభా కార్యక్రమం

### వాయిదా తీర్మానాల అనుమతి గురించి

MR.SPEAKER: I am in receipt of Adjournment Motions.

1. Adjournment Motion given notice of by Sri T.Harish Rao garu and others Sri G.Mallesh garu and others and Sri E.Lakshmi Narayana garu, regarding the need to adopt a resolution for formation of separate Telangana State is -- Disallowed.

2. Adjournment Motion given notice of by Sri Julakanti Ranga Reddy garu regarding the need to improve the health services by solving the problems of 104 service personnel is -- Disallowed.

Let us go for Question Hour.

(Interruptions from T.R.S. Members)

(సభ ప్రారంభం కాగానే టి.ఆర్.ఎస్. పార్టీకి చెందిన సభ్యులు, సర్వశ్రీ పి. శ్రీనివాస రెడ్డి, ఎస్. సత్యనారాయణ, ఎన్. ఓదేలు, కె. తారక రామారావు, ఇ.రవీందర్ రెడ్డి, కె. విద్యాసాగర్ రావు, కె.ఈశ్వర్, జి. అరవింద్ రెడ్డి, డి. వినయ భాస్కర్ తదితరులు వారి స్థానాల్లో నుంచి పోడియం వద్దకు చేరుకుని, "పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లును ప్రవేశపెట్టాలని, శాసన సభలో తెలంగాణ తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని, రాజకీయ పార్టీలు ప్రజలకిచ్చిన వాగ్ధానాన్ని, నిలబెట్టుకోవాలని, తెలంగాణ అంశంపై ఎమ్మెల్యేలు స్పందించాలని, జై తెలంగాణ, జై జై తెలంగాణ" అని వ్రాసిన ప్లకార్డ్స్ చేతబూని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు)

(టి.ఆర్.ఎస్. సభ్యులు, శ్రీ టి.హరీష్ రావు తన స్థానంలో నిల్చొని తెలంగాణ అంశాన్ని సభలో ప్రస్తావించి, తీర్మానం చేయాలని నినాదాలు చేయసాగారు).

MR.SPEAKER: I can request the Members, let us go on for the Question Hour.

(అదే సమయంలో బి.జె.పి.కి చెందిన శ్రీ ఇ.లక్ష్మినారాయణ తన స్థానంలోనే నిల్చొని, "శాసన సభలో తెలంగాణ తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని" వ్రాసి ఉన్న ప్లకార్డ్ చేతబూని నినాదాలు చేయసాగారు)

(slogans from T.R.S. Members continued).

(ప్రధాన ప్రతిపక్ష పార్టీ అయిన తెలుగు దేశం పార్టీ సభ్యులు ఇంకా సభకు హాజరు కాలేదు)

మిస్టర్ స్పీకర్: దయచేసి సభలో ప్లకార్డ్స్ చేతబూని నినాదాలు చేయకండి. Today is an important day and there is presentation of Budget also. రాష్ట్ర ప్రజలందరికి ఉపయోగపడేది కాబట్టి అందరు సభ్యులు సహకరించండి. ఇప్పటికే మూడు రోజుల సభా సమయాన్ని వృధా చేసుకున్నాం. Already we have lost three full days. You are all senior Members. Ask your Members to come back to their seats. You must cooperate.

(slogans from T.R.S. Members continued).

Please request your Members to come back to their seats. Let us move on the Question Hour. No slogans in the House, please. Please go back to your seats. దయచేసి సభలో నినాదాలు చేయకూడదండి. హరీష్ రావు గారు మీ సభ్యులను వారి స్థానాల్లో కూర్చోమనండి. ఈ రోజు చాలా ముఖ్యమైన రోజు. ఈ రోజున ప్రభుత్వం బడ్జెట్‌ను సభలో ప్రవేశపెడుతోంది. ప్రజలు ఎంతో ఆతృతతో ఎదురుచూస్తున్నారు. దయచేసి అందరూ సహకరించాలి. ఇప్పటికే మూడు రోజుల నుండి సభా సమయం వృధా అయింది. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సభలో ప్రస్తావించండి. నేను సమయం ఇస్తాను. ప్రభుత్వం కూడా సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉందని చెప్పడం జరిగింది. ఇప్పుడు ప్రస్తావిస్తున్న తెలంగాణ అంశాన్ని కూడా అవకాశం వచ్చినప్పుడు సభలో ప్రస్తావించండి. తప్పకుండా అవకాశం ఇస్తాను.

(సభలో టి.ఆర్.ఎస్. సభ్యులు తెలంగాణ అంశంపై నినాదాలు కొనసాగించారు)

శ్రీ కె. తారకరామారావు (సిరిసిల్ల): (మైక్ లేకుండా పోడియం వద్ద నుండి) మేమేమి గొంతెమ్మ కోరికెలు కోరడం లేదు సార్. దయచేసి ప్రభుత్వాన్ని తెలంగాణ అంశంపై స్పష్టమైన సమాధానాన్ని చెప్పమనండి. మేము వెనక్కి పోతాం.

Please go back to your seats. You must cooperate. We have lost three full days. బడ్జెట్ డిబేట్‌లో మాట్లాడేటప్పుడు అన్ని అంశాలను ప్రస్తావించండి. You are the senior Member Harish Rao garu. You must appeal your Members to come back to their seats. మూడు రోజుల నుండి సభా సమయాన్ని మనం వృధా చేసుకుంటున్నాం. To-day is an

important day. Today, presentation of Budget is there. మీ అందరు సహకరించాలి. రాష్ట్ర ప్రజలకు ఉపయోగపడేది కాబట్టి సభ్యులు చర్చలో పాల్గొని మీ సలహాలను, సూచనలను ప్రభుత్వానికి చేయాల్సి ఉంది. ప్రజా సమస్యలను సభలో ప్రస్తావించండి. నేను మీకు చర్చలో పాల్గొనేందుకు అవకాశం ఇస్తాను. చర్చలో తప్పకుండా పాల్గొనండి.

(సభలో టి.ఆర్.ఎస్. సభ్యులు తెలంగాణ అంశంపై నినాదాలు కొనసాగిస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు.)

The House is adjourned for half-an-hour.

Then the House was adjourned at 9.07 a.m.

ఉ.10.20

**(The House met at 10.26 with Hon'ble Speaker in the Chair)**

## సభా కార్యక్రమం

## వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)

(సభ తిరిగి సమావేశమవగానే టిఆర్ఎస్ పార్టీ సభ్యులు పోడియం వద్ద ప్లకార్డులు పట్టుకొని'' తెలంగాణాపై అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టాలని, We demand Telangana State" అని నినాదాలు చేయసాగారు )

MR. SPEAKER: Kindly co-operate. అందరూ సహకరించండి. Kindly resume your seats. Let the business be transacted.

(Slogans continued)

**All the questions slated in the agenda are postponed.**

( అంతరాయం )

మీ సీట్లలో మీరు వెళ్లి దయచేసి కూర్చోవాలి. **I request the Members to please co-operate**.

(పోడియం వద్ద ఉన్న టి.ఆర్.ఎస్. సభ్యులు '' శాసన సభలో తెలంగాణా తీర్మానాన్ని ప్రవేశపెట్టాలి, కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాన్ని నిలబెట్టుకోవాలి, జై తెలంగాణా, జై జై తెలంగాణా'' అంటూ నినాదాలు చేయసాగారు)

(శ్రీ కె. తారక రామారావు పోడియం వద్ద నుండి ''రెజల్యూషన్‌కి ఒక డేట్ చెప్పమనండి, మేము కోఆపరేట్ చేస్తాము, మైక్ ఇవ్వండి, ప్రభుత్వమే కోఆపరేట్ చేయడం లేదని'' అనసాగారు )

**I will ask the Government to make an appeal. Minister for Legislative Affairs**.

శ్రీ డి. శ్రీధర్ బాబు (శాసన సభా వ్యవహారాల శాఖా మంత్రి)ః మా సహచర సోదరులందరికి తమ ద్వారా తెలియచేసేదేమంటే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించిన బడ్జెట్‌ని ఆర్ధిక శాఖామాత్యులు ప్రవేశపెడతారు. సభ్యులందరూ సభలో ఉండాలి. బడ్జెట్‌ను ప్రవేశపెట్టేటప్పుడు సభ్యులందరూ విని, మంచి మంచి సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరుతున్నాను. వారు లేవనెత్తే ప్రతి అంశం, తెలంగాణా ప్రాంతానికి సంబంధించిన అనేక అంశాలు, నినాదాలు ఇస్తున్న ప్రతి ఒక అంశం మీద చర్చ జరగాలని మేము కోరుతున్నాము, సమాధానాలు చెబుతాము.

( అంతరాయం )

మేము బాధ్యత లేకుండా లేము. ప్రజా సమస్యలను పూర్తి స్థాయిలో ముందుకు తీసుకువెళ్లే ప్రయత్నం చేయాలి.

( అంతరాయం )

సభ్యులందరూ సహకరించాలని కోరుతున్నాము. బడ్జెట్ ప్రవేశపెట్టే సందర్భంలో వారు ఉంటే సభకు హుందాతనంగా ఉంటుంది, బాగుంటుందని మరొక్కసారి కోరుతున్నాను.

( పోడియం వద్ద నుండి టి.ఆర్.ఎస్. సభ్యుల నినాదాలు )

మిస్టర్ స్పీకర్ః మీరందరూ కోఆపర్ట్ చేయాలి. ప్రభుత్వం తరపు నుండి లెజిస్లేటివ్ అఫేర్స్ మినిస్టర్ చెప్పారు.

( అంతరాయం )

తరువాత చర్చలో పాల్గొనడానికి అవకాశం ఉంటుంది. This is not correct. You must co-operate. మూడు రోజుల నుండి క్వశ్చన్ అవర్‌ని పోస్ట్‌పోన్ చేయడం జరిగింది. మనం శాసన సభలో చర్చించుకోవాలి. అప్పుడు మాట్లాడడానికి మీకు అవకాశం ఇస్తాను. అప్పుడు చర్చలో మాట్లాడవచ్చు. అప్పుడు చర్చలో పాల్గొనండి.

( అంతరాయం )

గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంలో విస్తృతంగా చర్చించుకోవచ్చు. ఆ సమయంలో ఈ అంశాన్ని ప్రస్తావస్తూ సభలో మాట్లాడవచ్చు. ఆ అవకాశం ఉంది, ఉపయోగించుకోండి.

శ్రీ కె. తారక రామారావు : (పోడియం వద్ద) ''ప్రభుత్వం ఇచ్చిన వాగ్ధానాన్ని నిలబెట్టుకోమనండి. ప్రభుత్వం ఒక డేట్‌ని చెప్పమనండి, ప్రభుత్వం కోఆపరేట్ చేయడం లేదు. శాసన సభలో తెలంగాణా తీర్మానాన్ని ప్రవేశపెట్టాలి''

మిస్టర్ స్పీకర్ః నేను మరొకసారి సభ్యులను కోరేదేమంటే, దయచేసి సహకరించండి. మీ మీ స్థానాలలో వెళ్లి కూర్చోండి.

ఉ.10.30

## ప్రభుత్వ తీర్మానం

### టి.ఆర్.ఎస్. సభ్యుల ఒక్క రోజు సెస్పెన్షన్ గురించి

(కొంత మంది టి.ఆర్.ఎస్. సభ్యులు ''ఇచ్చిన మాట నిలబెట్టుకోమంటే సస్పెండ్ చేస్తారా?'' అంటూ పలుమార్లు నినాదాలు చేశారు)

(అంతరాయం)

MR.SPEAKER: I once again request the Members to kindly resume their seats and allow the Legislative Business to be transacted.

(Slogans Continued)

శ్రీ డి. శ్రీధర్‌బాబు (శాసన సభా వ్యవహారాల శాఖా మంత్రి): అధ్యక్షా, ప్రభుత్వం తరపున అనేకసార్లు అప్పీల్ చేసినా, ఛెయిర్‌కి సహకరించాల్సిందిగా కోరినా వారు వినడం లేదు. సభ సజావుగా

సాగడానికి, గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంలో పాల్గొనాలన్న ప్రధానమైన అంశం నేడు చర్చకు తీసుకోవాల్సిన అవసరం ఉంది. కాబట్టి we are constrained to move the motion.

Sir, with your permission, I beg to move:

"That under Sub-Rule 2 of Rule-340 of Rules of Procedure and Conduct of Business of Andhra Pradesh Legislative Assembly, the following Members named by Hon'ble Speaker may be suspended from the Service of the House for today."

**Sarvasri**

1) G. Aravinda Reddy
2) Koppula Eashwar
3) T. Harish Rao
4) N. Odelu
5) Chennamaneni Ramesh
6) E. Ravinder Reddy
7) K. Sammaiah
8) K. Taraka Rama Rao
9) K. Vidyasagara Rao
10) D. Vinayabhasakar
11) P. Srinivas Reddy
12) Somarapu Satyanarayana

MR. SPEAKER: Motion moved. Now, the question is:

"That the following Members named by the Chair will be suspended from the Service of the House for Today."

**Sarvasri**

1) G. Aravinda Reddy
2) Koppula Eashwar

3) T. Harish Rao

4) N. Odelu

5) Chennamaneni Ramesh

6) E. Ravinder Reddy

7) K. Sammaiah

8) K. Taraka Rama Rao

9) K. Vidyasagara Rao

10) D. Vinayabhasakar

11) P. Srinivas Reddy

12) Somarapu Satyanarayana

(Pause)

The motion was adopted and the Members named by the Chair were suspended from the Service of the House for 17-02-2012.

(కొంత మంది టి.ఆర్.ఎస్. శాసన సభ్యులు 'ఇచ్చిన మాట నిలబెట్టుకోమంటే సస్పెండ్ చేస్తారా?' అంటూ పలుమార్లు నినాదాలు చేశారు)

MR. SPEAKER: I request the Members named by me to kindly leave the House.

(కొంత మంది టి.ఆర్.ఎస్. సభ్యులు 'జై తెలంగాణా, జై జై తెలంగాణా' అంటూ పలుమార్లు నినాదాలు చేశారు)

MR. SPEAKER: Kindly leave the House.

(అంతరాయం)

శ్రీ టి. హరీష్ రావు (సిద్ధిపేట): మాకు మాట్లాడ్డానికి అవకాశం ఇవ్వండి.

MR. SPEAKER : Members suspended

(కొంత మంది టి.ఆర్.ఎస్. సభ్యులు 'వివిధ రాజకీయ పార్టీలన్నీ తెలంగాణా ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి' అంటూ పలుమార్లు నినాదాలు చేశారు)

శ్రీ కె. తారక రామారావు: (మైక్‌లేకుండా) ఇచ్చిన మాట నిలబెట్టుకోమంటే సభ నుండి సస్పెండ్ చేస్తారా?

(కొంత మంది టి.ఆర్.ఎస్. సభ్యులు ' జోర్ సే బోలో – ప్యార్ సే బోలో జై తెలంగాణా, జై తెలంగాణా' 'ఢిల్లీమె బోలో గల్లీమే బోలో జై తెలంగాణా, జై తెలంగాణా' అంటూ పలుమార్లు నినాదాలు చేశారు)

(అంతరాయం)

(కొంత మంది టి.ఆర్.ఎస్. సభ్యులు 'తెలంగాణా మంత్రులు, ఎమ్.ఎల్.ఏ.లు స్పందించాలి' అంటూ పలుమార్లు నినాదాలు చేశారు)

(మార్షల్స్ సభలోకి వచ్చి సస్పెండ్ కాబడిన టి.ఆర్.ఎస్. సభ్యులను సభ నుండి బయటకు తీసుకు వెళ్లారు)

( బి.జె.పి. మరియు సి.పి.ఐ. పార్టీ శాసనసభ్యులు తమ తమ స్థానాల్లో నిలబడి 'జై తెలంగాణా, జై జై తెలంగాణా' అంటూ నినాదాలు చేశారు)

శ్రీ జి. మల్లేష్ : (మైక్ లేకుండా) శాసనసభలో తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు విషయమై తీర్మానాన్ని ప్రవేశ పెట్టాలి. జై తెలంగాణా. జై జై తెలంగాణా.

శ్రీ ఇ. లక్ష్మీనారాయణ : (మైక్ లేకుండా) శాసనసభలో తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు నిమిత్తం తీర్మానాన్ని ప్రవేశపెట్టాలి.

(అంతరాయం)

MR. SPEAKER: Now, I will request Gandra Venkata Ramana Reddy garu to speak on Governor's address.

ఉ.10.40

శ్రీ జి.మల్లేష్ (బెల్లంపల్లి)ః అధ్యక్షా, ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు విషయంలో సుదీర్ఘమైన చర్చలు జరుగుతున్నాయి. నాలుగు కోట్ల మంది ప్రజలు తెలంగాణా కావాలని ఆందోళన చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణా ఇస్తామని, తెస్తామని అనేక రకాలుగా వాగ్దానం చేసింది. తెలంగాణా ఏర్పాటు కోసం శాసన సభలో తీర్మానం చేయాలన్న దానికి వారు వ్యతిరేకంగా ఉండడం అత్యంత దారుణమైన విషయం. మీరు ఎన్నిల మ్యానిఫెస్టోలో పెట్టారు, కామన్ మినిమం ప్రోగ్రామ్‌లో పెట్టారు. చిదంబరం గారి చేత చెప్పించారు. రాష్ట్రపతి ప్రసంగం ద్వారా చెప్పించారు, ఇవన్నీ చేసి తెలంగాణా ప్రజలను మోసం చేసే వైఖరిని అవలంబించడం కరెక్ట్ కాదు. సభలో తీర్మానం పెట్టాలని ఆందోళన చేస్తే ఇవ్వాళ మార్షల్స్ ద్వారా సభ నుండి గెంటించడం అత్యంత దారుణమైన విషయం. దీనికి గాను సిపిఐ పార్టీ తరపున మేం ప్రొటెస్ట్ తెలుపుతూ వాకౌట్ చేస్తున్నాము.

(సభలో వున్న సిపిఐ పార్టీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు)

శ్రీ ఇ. లక్ష్మినారాయణ (నిజామాబాదు-అర్బన్)ః అధ్యక్షా, 2004 మరియు 2009 ఎన్నికల ప్రచారం సందర్భంగా ఇవ్వాళ అధికారంలో వున్న కాంగ్రెస్ ప్రభుత్వం కాని, ప్రధాన ప్రతిపక్షంగా వున్న తెలుగుదేశం కాని, ఇక్కడున్న రాజకీయ పక్షాలు అన్ని కూడా ప్రజలకు తెలంగాణా ఇస్తామని చెప్పడం జరిగింది. ఈ విషయాన్ని రాష్ట్రపతి ప్రసంగం ద్వారా పలికించడమే కాని దాని మీద ఏలాంటి చర్యలు తీసుకోకుండా యు టర్న్ తీసుకున్న ధోరణుల వల్ల 750 మంది యువతీయువకులు ప్రాణాలు పోగొట్టున్నారు. ప్రణబ్ ముఖర్జీ కమిటీ అన్నారు, జస్టిస్ శ్రీకృష్ణ కమిటీ అన్నారు, రోశయ్య కమిటీ అన్నారు. ఈ విషయంలో ప్రజలకిచ్చిన మాట మేరకు శాసనసభలో వ్యవహరించాల్సిన అవసరమున్నది. తీర్మానం ప్రవేశపెట్టి కేంద్రానికి పంపించాల్సిన బాధ్యత గురించి నిలదీస్తే సభ నుండి సస్పెండ్ చేసి మార్షల్స్‌తో బయటికి పంపించే వైఖరిని నిరసిస్తూ వాకౌట్ చేస్తున్నాము.

( సభలో వున్న ఇరువురు బిజెపి సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు)

## సభా కార్యక్రమం

## గవర్నరుగారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ

శ్రీ గండ్ర వెంకట రమణా రెడ్డి (భూపాలపల్లె): అధ్యక్షా, గవర్నరు గారు ఉభయ సభలనుద్దేశించి చేసిన ప్రసంగాన్ని బలపరుస్తూ తీర్మానాన్ని ప్రవేశపెడుతున్నాను. నాకు ఈ అవకాశం కలిగించినందుకు సభా నాయకులైన శ్రీ కిరణ్ కుమార్ రెడ్డి గారికి, అదేవిధంగా తమరికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఉభయ సభలనుద్దేశించి చేసిన గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని ప్రవేశపెట్టడానికి మొన్న మంగళ వారం ఉదయం నుండి ఎంతో ఆసక్తితో ఎదురుచూస్తున్నాను. మన రాజ్యాంగాన్ని గౌరవిస్తామని, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన బాధ్యతలను నిర్వర్తించడానికి, ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించడానికి కృషి చేసేందుకు శాసన సభ అనే ఈ వేదికను వాడుకుంటారని ఆశించాను. కాని దురదృష్ట వశాత్తూ అలాంటిదేమీ లేకుండా నాలుగు రోజుల నుంచి సభను నడవనీయకుండా విలువైన సభా సమయం వృధా చేయబడినందుకు ఒక శాసన సభ్యునిగా నేనెంతోబాధపడుతున్నాను. ఎందుకంటే ఈ రోజున కొంతమంది నాయకులు ఈ రాష్ట్రంలో రైతులకు అన్యాయం జరిగిపోయింది, విద్యార్థులకు అన్యాయం జరిగిపోయింది, రాష్ట్రంలో సంక్షేమమే అమలు జరగడం లేదని చెప్పే మాటలు చూస్తుంటే నేను కూడా కొంత అనుమాన పడ్డాను. ఈ రాష్ట్రంలో ఏమైనా తప్పు జరుగుతోందా, ప్రతిపక్షాల వారు సభలో ఇలాంటి అంశాలు ఏవైనా లేవనెత్తుతారా అని ఎదురు చూశాను. వారు సభలో అలాంటి పద్ధతిలో వ్యవహరించడం కాకుండా బయటికిపోయి వున్నవి లేనట్టుగా, లేనివి వున్నట్టుగా చిలవలు పలవలు చేసి చెప్పడం వారికే చెల్లుబాటవుతుంది. నేను ఈ రోజున చాలా గర్వంగా చెబుతున్నాను.

ఈనాడు రాష్ట్రానికి ముఖ్య మంత్రిగా వున్న శ్రీ కిరణ్ కుమార్ రెడ్డి గారు గతంలో మహిళా సంఘాలకు ఆర్థిక సహాయం అందించలేని పరిస్థితుల్లో, ఆర్థికంగా ఉక్కిరి బిక్కిరి అవుతున్న పరిస్థితుల్లో, ఉద్యోగులకు నెలనెలా జీతాలు కూడా సక్రమంగా చెల్లించలేని క్లిష్ట పరిస్థితుల్లో ఒక యువకునిగా ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన తరువాత రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చక్కదిద్ది ఆర్థిక బకాయిలన్నీ తీర్చి వేయడమే కాక ఈ రాష్ట్రంలో ఎన్నో కొత్త కార్యక్రమాలను కూడా తీసుకొచ్చారని చెప్పడానికి నేనెంతో సంతోషిస్తున్నాను. రాష్ట్ర గవర్నర్ గారి ప్రసంగం చూసినట్లయితే ఈ రాష్ట్రం యొక్క దీర్ఘకాలిక అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఈ రాష్ట్రంలోని పేదలందరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందించాలన్న ఉద్దేశం ఉభయ సభల నుద్దేశించి చేసిన గవర్నర్ గారి ప్రసంగంలో కనపడింది. ఈనాడు నేను ఎంత ధైర్యంగా చెప్పగలుగుతున్నానంటే ఈ ముఖ్యమంత్రి గారు పదివీబాధ్యతలు స్వీకరించిన తరువాత ఈ రాష్ట్రంలోని పేదలకు సంబంధించిన సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడంలో భాగంగా అర్హులైన పేద ప్రజలందరికీ రేషన్ కార్డుల మంజూరు విషయంలో కాని, పెన్షన్ల మంజూరు విషయంలో కాని, ఇళ్ల మంజూరు విషయంలో కాని ఈ రాష్ట్ర ప్రభుత్వం ఒక దమ్ము, ధైర్యంతో గ్రామ ప్రాంతాలకు వెళ్లి రచ్చబండ అనే కార్యక్రమం నిర్వహించడం ద్వారా వాటిని పేద ప్రజలకు సమకూర్చాలనే ఉద్దేశంతో చర్యలు తీసుకోవడం జరిగింది. కాని ఆ కార్యక్రమాన్ని చేపట్టినప్పుడు ప్రతిపక్షపార్టీలు అది

సాధ్యమయ్యేదేనా అని అవహేళన చేయడం జరిగింది. కాని మొదటి రచ్చబండ కార్యక్రమం ద్వారా ఎవరికైతే రేషన్ కార్డులు లేవో వాళ్ల దగ్గర్నుంచి అప్లికేషన్లు స్వీకరించిన తరువాత రెండవ రచ్చబండ కార్యక్రమంలో వాళ్లందరికీ రేషన్ కార్డులిప్పించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. అలాగే 60 సంవత్సరాలు దాటిన వృద్ధులకు, వితంతువులకు 40 శాతం కన్నా ఎక్కువ అంగ వైకల్యం వున్న వారందరికీ వికలాంగుల పెన్షన్లు ఇవ్వడం కోసం అప్లికేషన్లు పెట్టుకున్న వారందరికీ పెన్షన్లు ఇవ్వడానికి చర్యలు తీసుకోవడం జరుగుతున్నది.

అదేవిధంగా గతంలో స్వర్గీయ ఎన్.టి. రామారావు గారు రెండు రూపాయలకు కిలో బియ్యం ఇస్తానని చెప్పిన విషయాన్ని నమ్మిన ప్రజలు 1983లో ఆయనకు అధికారం ఇచ్చారు. కాని ఆ తరువాత రెండు రూపాయలకు కిలో బియ్యాన్ని స్వర్గీయ రాజశేఖర రెడ్డి గారు ప్రవేశపెట్టిన తరువాత ఆనాటి నుండి మొన్నటి వరకు అమలు చేయడం జరిగింది. ఆ తరువాత ఈ ముఖ్యమంత్రి గారు వచ్చిన తరువాత ఒక రూపాయకే కిలో బియ్యం ఇస్తామని ప్రకటించి అమలు చేయడం జరుగుతున్నది. అట్లాగే రేషన్ కార్డుల మంజూరు విషయంలో కూడా గతంలో ఉమ్మడి కుటుంబంలో వున్నప్పటికీ పెళ్లిళ్లు అయిన తరువాత వేరు కుటుంబాలుగా విడి పోయిన వారికి కూడా విడి విడిగా రేషన్ కార్డులను ఇప్పించేందుకు చర్యలు తీసుకోబడిన విషయాన్ని ఈ సందర్భంగా సభ ద్వారా మీ అందరి దృష్టికి తీసుకొస్తున్నాను. అదేవిధంగా మీరు ఎన్నికల మ్యానిఫెస్టోలో వాగ్దానం చేసిన విధంగా మీరు చెప్పిన వాగ్దానాలను, కార్యక్రమాలను అమలు చేయడం లేదు కాని కిలో బియ్యం రూపాయకే ఇవ్వమని ఎవరూ అడగకపోయినా అమలు చేస్తున్నారని కొందరు అంటున్నారు. ఈ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగైన తరువాత మ్యానిఫెస్టోలో చెప్పిన అన్ని వాగ్దానాలను ఎవరూ అడగకుండానే అమలు చేయడానికి ఈ ముఖ్యమంత్రి గారి నాయకత్వంలోని ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుందని నేను మనవి చేస్తున్నాను.

కాబట్టి ఈ ప్రభుత్వాన్ని ఇంటా బయటా కేవలం అప్రతిష్ట పాలు చేయడానికే ప్రతిపక్ష పార్టీలు కుయుక్తులు పన్ని ప్రచారం చేస్తున్నాయని ఈ సందర్భంగా సభ దృష్టికి తీసుకొస్తున్నాను. అదేవిధంగా ఈ రోజున రైతుల గురించి ప్రతిఒకరూ మాట్లాడుతున్నారు. అధికారంలో వున్నప్పుడు రైతులంటే తెలియదు. రైతుల సమస్యల గురించి తెలియదు. ఈ రాష్ట్రంలో రైతులెలా వున్నారని కూడా కనీసం ఆలోచించని వారు ఈ నాడు రైతుల గురించి మాట్లాడుతున్నారు. నేను ఈనాడు ఒక రైతుగా మాట్లాడుతున్నాను. గతంలో వ్యవసాయం దండగ, వ్యవసాయం చేసుకోవడం కన్నా పల్లెలు వదిలి పట్నం వెళ్లి ఒక పాన్ షాపు పెట్టుకుంటేనో లేక ఒక కిరాణా షాపు పెట్టుకుంటేనో లేక కూలో నాలో చేసుకుని బ్రతకొచ్చని రైతులు గ్రామాలను వదిలి వెళ్లిన పరిస్థితి నుంచి బయట పడి ఈ నాడు తమ వ్యవసాయాన్ని గౌరవప్రదమైన వృత్తిగా చేసుకుంటున్నారు.

సమస్యలు లేవని చెప్పడం లేదు. మానవుడిగా పుట్టిన తరువాత సమస్యలుంటాయి. రైతు అన్న తరువాత సమస్యలుంటాయి. ఆ సమస్యలు ప్రకృతిపరంగా రావచ్చు. లేదా కొన్ని సందర్భాలలో కరెంటు సరిగా సప్లయ్ కాకపోవచ్చు. లేకపోతే ఎరువులు సరియైన సమయంలో దొరకకపోవచ్చు. కాని అవన్నీ పెద్ద కారణాలు కావు. ఎందుకంటే రైతుకు మొక్కవోని ధైర్యముంటుంది తప్ప రైతు నిరాశానిస్పృహలకు లోను కాడు. కాని వీళ్లు ఎప్పుడు మాట్లాడినా రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు, రైతులు వ్యవసాయం మానేస్తున్నారు, రైతుల పరిస్థితి ఏమీ బాగా లేదని మాట్లాడుతున్నారు. కాని ఈ సందర్భంగా నేను చెప్పేదేమంటే వారి ప్రభుత్వ హయాములో కంటే ఈ ప్రభుత్వ హయాములోనే రైతుల గురించి ఆలోచించి అవసరమైన చర్యలన్నీ తీసుకుంటున్న ప్రభుత్వం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమేనని చెప్పడానికి నేను గర్వపడుతున్నాను. ఎందుకంటే కేవలం రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని 2004లో అధికారంలోకి వచ్చిన తరువాత ఈ ప్రభుత్వం రైతులకు ఉచితంగా కరెంటు ఇవ్వడం జరిగింది. ఉదాహరణకు నేను ఎంతో గర్వంగా చెప్పేదేమంటే నేను ఎమ్మెల్యేగా ఎన్నికైన తరువాత కేవలం ఈ రెండున్నర సంవత్సరాల కాల వ్యవధిలోనే నా నియోజకవర్గంలో ఆరు కొత్త సబ్ స్టేషన్లను ఇచ్చింది ఈ ప్రభుత్వం. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా 1675 సబ్ సేషన్లను ఇచ్చింది.

ఉ. 10.50

అదే విధంగా 133/11 కె.వి. సబ్ స్టేషన్సును ఈ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. లో ఓల్టేజ్ లేకుండా రైతుల మోటర్సు చక్కగా పని చేసేలా ఈ ప్రభుత్వం చర్యలు తీసుకుంది. రైతుల గురించి ఆలోచించే ప్రభుత్వం అంటే కాంగ్రెస్ ప్రభుత్వమే. తలపాగా చుట్టుకొని లేదా ఒక వేషము వేసుకొని వస్తే ఎవరూ నమ్మరు. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, వారి పక్షాన ఉంటానని మాటల వరకే చెబితే రైతులకు విశ్వాసం ఉండదు. రైతుల పండించే పంటలను మధ్య దళారులు లేకుండా మహిళా సంఘాల చేత పెద్ద మొత్తంలో కొనుగోలు చేసే మహత్తర కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలోనే సాధ్యమయింది.

(గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు. )

కరువు గురించి ఈ ప్రభుత్వం ఏమి చేసిందని కొంతమంది సభ్యులు అంటున్నారు. ఈ ప్రభుత్వం కరువును దృష్టిలో పెట్టుకొని ఈ రాష్ట్రంలో 880 కరవు మండలాలను ప్రకటించి కేంద్ర ప్రభుత్వంతో మానిటరింగ్ చేస్తూ రైతులను ఆదుకోవాలనే ఉద్దేశ్యముతో ఈ ప్రభుత్వం ఉంది. ఈ రాష్ట్రంలో పంట నష్ట పోయిన వ్యక్తుల యొక్క పంట నష్టం వివరాలను సేకరించి, రు.2600 కోట్లు మేరకు ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగింది. మన పార్లమెంట్ సభ్యులు, కేంద్ర మంత్రులు కలిసి నష్ట

పోయిన రైతాంగానికి నష్ట పరిహారం ఇప్పించడంలో ఈ ప్రభుత్వం కీలక పాత్ర పోషిస్తుందని తెలియ చేస్తున్నాను. ఇంతకుముందు అధికారంలో ఉన్నవారు రైతులకు నష్ట పరిహారం ఇచ్చి చేతులు దులుపుకున్న పరిస్థితి ఉండేది. కాని వారి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని రైతులకు నష్ట పరిహారం చెల్లించిన ప్రభుత్వం కిరణ్ కుమార్ రెడ్డిగారి ప్రభుత్వం అని చెప్పడానికి నేను సంతోష పడుతున్నాను. పత్తి రైతులు ఇబ్బంది పడుతున్నారని వారిని ఆదుకోవడానికి ఈ ప్రభుత్వం బ్యాంకులతో ఎప్పటికప్పుడు సమావేశాలు పెట్టి దాదాపు ఈ రాష్ట్రంలో రూ.37,000 కోట్ల రుణాలను ఇప్పించే కార్యక్రమం చేసింది. ఏ రాష్ట్రంలో లేని విధంగా కౌలు రైతులకు కార్డులు ఇప్పించి, వారందరికీ లోన్ ఇప్పించే కార్యక్రమం భారత దేశంలో ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి చేయని విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం చేసింది. లక్ష రూపాయల అప్పు తీసుకున్న రైతు సోదరులకు ఎలాంటి వడ్డీ లేకుండా, ప్రభుత్వం వడ్డీ కట్టే కార్యక్రమం ఆంధ్ర ప్రదేశ్‌లో కిరణ్ కుమార్ రెడ్డిగారి ప్రభుత్వమే చేసిందని తెలియ చేస్తున్నాను. గతంలో నిర్వీర్యమైన వ్యవసాయ శాఖను రైతు చైతన్య యాత్రలు చేయడం, భూసార పరీక్షలు చేయించి ఈనాడు రాష్ట్రంలో ఉన్న రైతులను ఆదుకున్నది. రైతులకు నీళ్లు అందించాలని ఒక మహత్తరమైన ఉద్దేశ్యముతో జలయజ్ఞం కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఈ ప్రభుత్వం ముందుకు పోతుంది. ఇంత పెద్ద కార్యక్రమం చేపట్టినప్పుడు కొని ఇబ్బందులు వస్తాయి. ఇంటి నిర్మాణం చేయాలంటేనే రెండు నుండి మూడు సంవత్సరాల సమయ పడుతుంది. అటువంటిది ఇంత పెద్ద ప్రాజెక్టులు కట్టే సంధర్భంలో ఎన్నో ఇబ్బందులు వస్తాయి. ఆ ప్రాజెక్టులు కట్టే విషయంలో కొంత జాప్యం జరిగి ఉండవచ్చు. వ్యవసాయానికి అనుగుణంగా లేని గడ్డి కూడా మొలవని భూములను వ్యవసాయానికి అనుగుణంగా తీసుకురావడానికి ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. ప్రాణహిత, చేవెళ్ల ప్రాజెక్టులను పూర్తి చేయాలని గౌరవ ముఖ్యమంత్రిగారు కృత నిశ్చయంతో ఉన్నారు. రాష్ట్రంలో ఉండే ప్రజలందరికీ నీళ్లు అందించాలని, రంగారెడ్డి జిల్లా చివరి ప్రాంతానికి కూడా త్రాగునీరు ఇవ్వాలనే లక్ష్యంతో మహారాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి ఒక ఒప్పందం చేసుకొని జాతీయ ప్రాజెక్టుగా తీసుకు రావడంలో ఈ ప్రభుత్వం నిర్విరామ కృషి చేసింది. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగారి నేతృత్వంలో మహారాష్ట్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంయుక్త అగ్రిమెంట్‌కు వచ్చి ఎలాంటి ఇబ్బందీ లేకుండా చేసే కార్యక్రమం చేస్తారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు కొన్ని రాజకీయ పార్టీలు గంగా నది నుండి కృష్ణా నది వరకు కలపాలని, నదులను అనుసంధానం చేయాలని ఎన్నికల ముందు చాలా మాటలు మాట్లాడారు. ఒక నాయకుడు అయితే రాజమండ్రి వచ్చి చాలా ఉపన్యాసాలు ఇచ్చాడు. ఆ మాటలు విన్నప్పుడు బాగానే జరుగుతుందని అనుకున్నాను. దానిని అమలు పరచలేదు. కాని ఈనాడున్న ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు నిర్మాణం చేసి, ఆ నిర్మాణం ద్వారా కృష్ణా ఆయకట్టును స్థిరీకరణ చేయడం, లక్షలాది ఎకరాలకు నీళ్లు ఇచ్చే కార్యక్రమం చేయాలనే ఆలోచన చేస్తుంది. ఎన్ని అవాంతరాలు వచ్చినా, ప్రభుత్వాన్ని విమర్శించాలని ఎన్ని ప్రయత్నాలు చేసినా పోలవరం టెండర్సును పూర్తి చేసి రైతులకు ఉజ్వల భవిష్యత్తు అందించే కార్యక్రమం చేస్తుందని తెలియ చేస్తున్నాను. ఈ ప్రభుత్వం దూరదృష్టితో అన్ని కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లాలనే ప్రయత్నం చేస్తుంది.

ఈనాడు రైతు కూలీల గురించి చాలామంది మాట్లాడుతున్నారు. వారు మాట్లాడుతుంటే నాకు కొంచెం ఆశ్చర్యం వేస్తుంది. వారు అధికారంలో ఉన్నప్పుడు కరువు పరిస్థితులను ఎదుర్కోవాలనే ఉద్దేశ్యముతో పనికి ఆహార పథకం ప్రవేశ పెట్టారు. ఆ పథకం ఎలా జరిగిందో ఆంధ్రప్రదేశ్ ప్రజలు, భారత దేశ ప్రజలు మరచి పోలేరు. ఆ కార్యక్రమం వారి కార్యకర్తలకు సంక్షేమ పథకం అయింది. ఎన్ఆర్ఇజిఎస్ క్రింద కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశ పెడితే, ఈ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా మధ్య దళారి వ్యవస్థ లేకుండా పని చేసే కూలీకి నేరుగా వారి ఖాతాలోకి డబ్బు వచ్చే కార్యక్రమం చేసింది. ఈ ప్రభుత్వం ఆ విధంగా చేయడం వల్ల రైతు కూలీలలో ఆత్మ విశ్వాసం పెరిగింది. కరువు కాటకాలు వచ్చినా మాకు కూలి చేసుకోవడానికి కూలి దొరుకుతుందని వారు అనుకుంటున్నారు. గతంలో ఈ పథకం వంద రోజులు ఉంటే దానిని 125 రోజులు చేసింది. ఈ సంవత్సరం ఈ ప్రభుత్వం దానిని 200 రోజులు చేసిందంటే రైతు సంక్షేమం పట్ల, ప్రజా సంక్షేమం పట్ల ఈ ఈప్రభుత్వానికి ఎంత శ్రద్ధ ఉందనేది చెప్పడానికి నేను గర్వ పడుతున్నాను.

ఏ రాష్ట్రంలో అయినా అభివృద్ధి అంటే అక్షరాస్యతను సాధించినప్పుడే అది నిజమైన అభివృద్ధి అని ఈ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. భారత దేశంలో ఎక్కడా లేని విధంగా ఇంజనీరింగు, మెడిసిన్, ఎమ్‌బిఎ, ఎమ్‌సిఎ కోర్సులు చదివే విద్యార్థులకు ఫీజు రీఇంబర్స్‌మెంట్ పథకం ప్రవేశ పెట్టడం ద్వారా ఎంతో మంది విద్యార్థులు లబ్ధి పొందారు. లక్షల సంఖ్యలో ఫీజులు కట్టి చదువుకునే కార్యక్రమం చేస్తుంటే కొంత మంది ఈ కార్యక్రమాన్ని విమర్శిస్తున్నారు. కొంతమంది ఈ స్కీమును తీసి వేయాలనే కార్యక్రమం చేస్తున్నారు. గతంలో ఉన్న రూ.6,000 కోట్ల బాకీలను చెల్లించడంతోపాటు అందరికీ విద్యను అందించాలనే కార్యక్రమంతో ఈ ప్రభుత్వం ముందుకు పోతుంది. ఒక విద్యార్థి చదువుకొని, అతని కాళ్ల మీద అతను నిలబడ్డప్పుడే నిజమైన అభివృద్ధి అని ఈ ప్రభుత్వం గుర్తించింది. ఈ పథకం ద్వారా 24 లక్షల మంది పేద విద్యార్థులు లబ్ది పొందుతున్నారని చెప్పడానికి సంతోషిస్తున్నాను. ఈ ప్రభుత్వం ఈ పథకాన్ని కొనసాగిస్తుందని చెప్పడానికి సంతోష పడుతున్నాను.

ప్రాథమిక విద్య పట్ల ఈ రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వంతో అనుసంధానం చేసుకొని కార్యక్రమాలు చేపడుతుంది. పట్టణ ప్రాంతాలలో ఉండే కేంద్రీయ విద్యాలయాలలో సీటు రావాలంటే ఎంతో కష్టం . అటువంటి విద్యాలయాలలో చదవాలంటే చాలా కష్టం . అటువంటి విద్యాలయాలను మండల స్థాయికి తీసుకువచ్చిన ఘనత ఈ కేంద్రప్రభుత్వానికి, ఈ రాష్ట్ర ప్రభుత్వానికే దక్కింది.

ఉ. 11.00

భారత దేశంలో మొత్తం 6,000 స్కూల్స్ ఇస్తే, మన రాష్ట్రానికి మోడల్ స్కూల్స్‌ని తీసుకొచ్చిన ఘనత ఈ రాష్ట్ర ప్రభుత్వానిదని, ఈ ముఖ్యమంత్రిదని మనవి చేస్తున్నాను. దాదాపు నాలుగు కోట్ల రూపాయలను ఒకొక్క స్కూల్‌కి ఇవ్వడానికి, మంచి మాడల్ స్కూల్ నిర్మాణం చేపట్టడానికి చర్య తీసుకోవడం జరిగింది. విద్యార్థులకు ఆరు నుండి పన్నెండవ తరగతి వరకూ చదువుకునే అవకాశాన్ని ఈ ప్రభుత్వం కల్పించిందంటే గ్రామాలలో పేదల పట్ల, పేద విద్యార్థుల పట్ల అంకిత భావంతో పనిచేస్తుందని చెప్పడానికి ఇంకే ఉదాహరణ కావాలి? రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలలో ఉన్న బాలికలకు సంబంధించి 350 కస్తూరిబా హాస్టల్స్‌ను నిర్మించాలని ఆలోచన చేసి, ప్రతి మండలంలో కస్తూరిబా హాస్టల్స్‌ను ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం సక్సెస్ అయ్యింది. ప్రతి పాఠశాలకు సరిపడా క్లాస్‌రూమ్స్, కావలసిన టాయిలెట్స్, మంచినీళ్లు వంటి సౌకర్యాలను అందించాలని, రచ్చబండ కార్యక్రమం ద్వారా, వాళ్లు అడగకుండానే పిలిచి ఇచ్చిన కార్యక్రమం ప్రభుత్వం చేసింది. అయినప్పటికీ ఇంకా కొన్ని సమస్యలున్నాయి. పాఠశాలలు సక్రమంగా నడవాలంటే, అక్కడ ఉన్నటువంటి విద్యార్థుల సౌకర్యార్థం కొంత సిబ్బందిని అదనంగా నియమించాలి. టాయిలెట్ల క్లీనింగ్ కొరకు సిబ్బందిని కాంట్రాక్ట్ బేసిస్‌లో నియమిస్తారా లేక పాఠశాలల యాజమాన్యాలకు డబ్బు ఇచ్చి సదరు పనులను చేయిస్తారా అని అడుగుతున్నాను. వీటిని దృష్టిలో పెట్టుకొని ఆలోచించాలి.

మధ్యాహ్న భోజన పథకానికి వస్తే, ప్రతి పేదవాడికి అన్నం పెట్టే కార్యక్రమాన్ని అమలుచేసే సందర్భాలలో, అక్కడ కావలసిన షెడ్స్ లేక ఇబ్బంది పడుతున్నారు కాబట్టి షెడ్స్‌కి టాప్ ప్రయారిటీ ఇచ్చి పూర్తి చేయాలని కోరుతున్నాను. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్మీడియేట్ విద్యను, డిగ్రీ కళాశాలలను దృష్టిలో పెట్టుకొని చాలా కళాశాలలను ఇచ్చింది. వారికి కావలసిన స్టాఫ్‌ను ఇచ్చింది కాని, వాటికి సరిపడా బిల్డింగ్స్ లేక కొన్ని సందర్భాలలో ఇబ్బంది పడుతున్నారు. దానిని దృష్టిలో పెట్టుకోవలసిన అవసరం ఉంది, వాటికి నిధులివ్వాలని గుర్తు చేస్తున్నాను. ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయి. భారతదేశంలో కొత్తగా కొన్ని రాష్ట్రాలలో ఎన్నికలు జరుగుతున్నాయి. రాజకీయ పార్టీలు చెబుతున్నాయి, ఆంధ్రప్రదేశ్‌లాగా అభివృద్ధి చేస్తామని, రాజకీయ పార్టీలు ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టడం జరిగింది. " హమ్ ఏ.పికె జైసా తయ్యార్ కరేంగే" అని అంటున్నారు. యు.పికి వెళ్లినా, పంజాబ్‌కి వెళ్లినా ఆంధ్రప్రదేశ్ తరహాలో మేము అభివృద్ధి చేస్తామనే మాట చెబుతున్నారు. ఈరోజు ఆంధ్రప్రదేశ్ రోల్‌మోడల్‌గా ఉందని చెప్పడానికి నేను సంతోషిస్తున్నాను. పారిశ్రామికాభివృద్ధి జరిగితేనే రాష్ట్రం నిజంగా అభివృద్ధి చెందుతుందని గుర్తించిన ప్రభుత్వం ఇండస్ట్రియల్ మీట్‌ని ఈ రాష్ట్రంలో ఏర్పాటు చేసింది. అటువంటి వాటికి, ఎప్పుడో ఒకసారి అవకాశం వస్తుంది. గతంలో వాళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఒకసారి అవకాశం వచ్చింది. ఆ రోజు పెద్ద ప్రచారం జరిగింది. పారిశ్రామికాభివృద్ధిని చూస్తే కొంతవరకూ అభివృద్ధి జరిగింది. మొన్న జరిగిన ఇండస్ట్రియల్ మీట్‌లో, దాదాపుగా ఆరున్నర లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడి రూపంలో పెట్టడానికి ముందుకు వచ్చారు. రెండు వందల యాభై మంది పారిశ్రామిక వేత్తలు

వివిధ దేశాల నుండి వచ్చి ఈ రాష్ట్రంలో పెట్టుబడి పెట్టడానికి ముందు వచ్చారు, కాబట్టి వారిని , అందుకు చొరవ తీసుకున్నందుకు గౌరవ ముఖ్యమంత్రి గారిని , ఇండస్ట్రీస్ మినిస్టర్ గారిని, , సంబంధిత మంత్రులను అభినందించలేకుండా ఉండలేకపోతున్నాను. ఈ రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక రంగం వైపు కూడా ఆలోచన చేస్తుంది. పారిశ్రామికంగా అభివృద్ధి జరగాలంటే ప్రభుత్వం, పెద్ద మొత్తంలో ఇంకా ఏమైనా రాయితీలు ఇవ్వాలి. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతీయువకుల పట్ల, రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన చూసి సంతోషం వ్యక్తపరుస్తున్నాను. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఏ విద్యార్థిని పలకరించినా, నేను చదువుకోవాలి, నాకు ఈ రాష్ట్ర ప్రభుత్వం ఒక అవకాశం కల్పించింది అని చెబుతున్నారు. ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయడానికి ప్రభుత్వం చర్య తీసుకుంటుంది. దాదాపు లక్షా పదహారు వేల ఉద్యోగాలను భర్తీ చేయడానికి పూనుకుంటుంది. లక్షా పదహారు వేల మందికి ఉద్యోగావకాశాలు వస్తున్నాయి. వి.ఏ.ఓ, టీచర్స్, అదే విధంగా ఏ.పి.జెన్కోలో చాలా ఉద్యోగాలున్నాయి. మొత్తం ప్రభుత్వ ఉద్యోగాలను ఈ రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేస్తుంది.. అంతటితో ఆగలేదు. ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రైవేట్ భాగస్వామ్యంతో పెట్టిన పరిశ్రమలకు సంబంధించి, నిరుద్యోగ యువతీయువకులను ట్రైన్ చేసి వారికి మంచి ఉద్యోగావకాశాలను కల్పించాలనే మంచి ఉద్దేశ్యంతో రాజీవ్ యువ కిరణాలు అనే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తూ ముందుకు వెళ్తున్నందుకు నేను సంతోషాన్ని వ్యక్తపరుస్తున్నాను.

ఈ రాష్ట్ర ప్రభుత్వం యువతీయువకుల పట్ల, వ్యవసాయ రంగం పట్ల, సంక్షేమం పట్ల దూరదృష్టితో ఆలోచించిందని చెప్పడానికి సంతోషిస్తున్నాను. అదే విధంగా మన రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఒక కార్యక్రమం మొదలుపెట్టింది. ''మీ సేవ'' అనే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారు. ఇది ఏమవుతుందో అని మొదట్లో అనుకున్నాను. క్యాస్ట్, ఇనకమ్ సర్టిఫికేట్‌లు వారం రోజులలోగా పొందవచ్చు. ఒక విద్యార్థి చదువుకోవాలంటే ఇవి చాలా అవసరం. ఎలాంటి మధ్యదళారుల ప్రమేయం లేకుండా అప్లై చెసిన వారం రోజుల లోగా సర్టిఫికేట్లు పొందవచ్చు. రాష్ట్రంలో హైదరాబాద్ నగరం రోజురోజుకీ అభివృద్ధి చెందుతోంది. గతంలో ఒక ప్రాంతం నుండి ఇంకొక ప్రాంతానికి వెళ్లాలంటే చాలా సమయం పట్టేది. మెట్రో రైల్ ప్రాజెక్టును వేగవంతం చేయడానికి చర్యలు తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందించక తప్పదు.

అధ్యక్షా, ఈ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా మున్సిపాలిటీలను ఏర్పాటు చేయడం, మేజర్ గ్రామ పంచాయితీలను మేజర్ మున్సిపాలిటీలుగా ఏర్పాటు చేయడం, కేంద్ర ప్రభుత్వంతో అనుసంధానం చేసి, కొత్తగా ఏర్పాటు చేసిన మున్సిపాలిటీలకు కేంద్రప్రభుత్వం నుండి రూ.200 కోట్లను ఇప్పించి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను కల్పించడానికి చర్య తీసుకుంటున్నందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. రాష్ట్రంలో ఉన్నటువంటి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్‌ను ఎంకరేజ్ చేయడం జరుగుతోంది. ఇప్పటికే చిత్తూరు జిల్లాలో ఒక మెగా ఫుడ్ ప్రాజెక్ట్ రావడం జరిగింది. నిజామాబాద్ జిల్లాలో కూడా ఏర్పాటు చేయబోతున్నామని చెప్పడాన్ని నేను అభినందిస్తున్నాను. ఈ రకంగా చెప్పుకుంటూ పోతే రాష్ట్ర ప్రభుత్వం అనేక

కార్యక్రమాలు చేస్తోంది. అదే విధంగా ఈనాడు పాల ఉత్పత్తులు చాలా అవసరం. వ్యవసాయదారుడికి వరి ధాన్యం కాకుండా పాడి పరిశ్రమ కూడా చాలా ముఖ్యం. కరవు ప్రాంతాలలో మిల్క్ మెషీన్స్ తీసుకొచ్చేందుకు రూ.6,200/- కోట్లను ఖర్చుపెట్టి రాబోయే రోజులలో ముందుండాలని కోరుకుంటున్నాను. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మిల్క్ ప్రొడ్యూస్‌లో రెండవ రాష్ట్రంగా ఉంది. దానిని మొదటి స్థానానికి తీసుకురావడానికి ప్రభుత్వం ఆలోచిస్తోంది. అదే విధంగా చేపల ఉత్పత్తిలో, వ్యవసాయాధార రంగాలన్నింటిలోనూ ఆలోచించి ముందుడగు వేస్తోంది. ఈరోజు మాంసం పేద వాడు తినలేకపోతున్నాడు. గొర్రెల పెంపకానికి ప్రత్యేకంగా చొరవ తీసుకోవాలి. గొర్రెల పెంపకాన్ని విరివిగా అభివృద్ధి చేసినట్లయితే పేదవాడు వాడుకోడానికి అవకాశం వస్తుంది. దానికి నిధులు కేటాయించాలి. ఈ ప్రభుత్వం దూరదృష్టితో ఆలోచించి అనేక కార్యక్రమాలను అమలు చేసింది. అదేవిధంగా ఎస్.సి, ఎస్.టిల విషయానికి వస్తే, ఈ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో ఉన్నటువంటి ఎస్.సిలకు భూ పంపిణీ చేసే కార్యక్రమాన్ని చేపట్టింది. వారికి ఆ భూమి ఎంతవరకూ ఉపయోగపడుతుంది, వ్యవసాయం చేసుకుంటున్నారా లేదా అని చూసి, రాష్ట్ర ప్రభుత్వం ఇందిర జల ప్రభ అనే కార్యక్రమాన్ని తీసుకొచ్చి తద్వారా ఒక బోరు వేయించడం, విద్యుత్ సరఫరా కల్పించడం, డ్రిప్, స్ప్రింక్లర్ ఇరిగేషన్ సదుపాయాలు కల్పించి భూమిని ఉపయోగంలోకి తీసుకొచ్చే కార్యక్రమం చేయడం అంటే అది చాలా గొప్ప కార్యక్రమం అధ్యక్షా.

ఉ.11.10

అదే విధంగా రాష్ట్రంలో ఉన్న మిగులు భూముల పంపిణీ కార్యక్రమాన్ని ఈ రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్నది. కొన్ని ప్రతిపక్షాలకు పని లేకుండా పోతున్నది. ఎందుకంటే మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరవాత ఎక్కడ కూడా గ్రామాలలో రెవిన్యూ సదస్సులు నిర్వహించడం గాని, భూమి రికార్డులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసి భూమి రికార్డులు సరిగా ఉన్నాయా, లేదా అని చూడలేదు. రెవిన్యూ మంత్రి గారు ఒక మంచి కార్యక్రమం చేపట్టి రెవిన్యూ సదస్సుల ద్వారా భూములకు సంబంధించి హక్కులు, పత్రాల విషయంలో ఏమైనా ఫిర్యాదులు ఉంటే తీసుకొని అప్‌డేట్ చేసే కార్యక్రమాలు చేస్తున్నారు. గ్రామాలలో అంతర్గతంగా ఉండే సమస్యలు తీరే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది. అదే విధంగా ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల ఉపకార వేతనాలకు ఆదాయ పరిమితిని లక్ష రూపాయల నుంచి రెండు లక్షల రూపాయలకు పెంచడం ఎస్సీ, ఎస్టీల పట్ల ప్రభుత్వానికి ఉండే చిత్తశుద్ధికి నిదర్శనమని తెలియజేస్తున్నాను. ఈ రోజు ఈ ప్రభుత్వం ఇన్ని కార్యక్రమాలను అమలుచేస్తున్నది.

ఇంతకు ముందు కొందరు మిత్రులు తెలంగాణ పట్ల వారికే చిత్తశుద్ధి ఉన్నట్లు మాట్లాడారు. తెలంగాణ వాదిగా నాకు కూడా తెలంగాణ రాష్ట్రం రావాలని కోరిక ఉంది. రాష్ట్ర ప్రభుత్వం అందుకు

ఆలోచన చేయాలని కూడా కోరుతున్నాను. కానీ ఈ రోజు కొందరు మిత్రులు, పెద్దలు మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటుకు తీర్మానం పెట్టాలని కోరారు. వారికి అవకాశం వచ్చినపుడు తెలంగాణ రాష్ట్రాన్ని ఎందుకు ఏర్పాటుచేయలేకపోయారు? వారి పార్టీ కాకినాడ సమావేశంలో ఒక తీర్మానం పెట్టారు. ఒక ఓటుకు రెండు రాష్ట్రాలు అన్నారు. వారు కేంద్రంలో అధికారంలో ఉండగా మూడు కొత్త రాష్ట్రాలను ఏర్పాటు చేశారు గానీ ఎందుకో తెలంగాణ ఇవ్వాలని వారు భావించలేదు కానీ ఈ రోజు మాట్లాడుతున్నారు. సభలో లేనటువంటి నాయకులు కూడా రెండు కళ్లు అంటూ మాట్లాడుతున్నారు. కానీ ఈ రోజు పొలిటికల్ స్ట్రాటజీ, రాజకీయ ఎత్తుగడలతో, దురుద్దేశాలతో మాట్లాడిన వారు ఇపుడు సభలో లేరు. వారు బయట మాట్లాడుతూ రెండు రాష్ట్రాలు కావాలని అంటున్నారు. గత బడ్జెట్ సమావేశంలో వారు రెండు రకాల ప్లకార్డులు సభలో ప్రదర్శించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కావాలని కొందరు, ఇంకొక సబ్జెక్ట్ పైన కొందరు ప్లకార్డులు ప్రదర్శించారు. తెలంగాణ రాష్ట్రం కోసం శాసనసభలో తీర్మానం పెట్టాలని నేను కూడా కోరుతున్నాను. ఈ సభలో తీర్మానం ఆమోదించాలని కూడా కోరుతున్నాను. కానీ దురదృష్టవశాత్తు గతంలో అందరూ ఒప్పుకున్నా కూడా తరవాత అన్ని పార్టీలలో డివిజన్ వచ్చింది. రాజకీయ పార్టీలు కూడా ఒకసారి పునరాలోచించుకోవాలని కోరుతున్నాను. పార్టీలన్నీ రాజకీయంగా ఒప్పుకున్నప్పుడే తెలంగాణ తీర్మానం వస్తుంది. తెలంగాణ రాష్ట్రం కొరకు ఏర్పాటు చేసిన ఫోరం ద్వారా ఇప్పటికే మనం చేయాల్సిన ప్రయత్నాలన్నీ చేస్తున్నాం కాబట్టి ఈ శాసనసభ ద్వారా తెలంగాణ రాష్ట్రం ఏర్పడాలని ఇక్కడున్న ఇరు ప్రాంతాల సభ్యులు కూడా తీర్మానం వచ్చినపుడు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అవకాశం ఇవ్వాలని తెలంగాణలో పుట్టిన బిడ్డగా కోరుతున్నాను.

తెలంగాణ విద్యార్థులపై పెట్టిన కేసుల విషయంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చి చాలా కేసులను ఎత్తివేసిందని చెబుతున్నారు. తెలంగాణ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వారిపైన ఉన్న కేసులు ఎత్తివేసినందున ఆ ప్రాంతంలోని యువకులు ఆదర్శంగా ఉండాలని కోరుకుంటున్నాను. తెలంగాణ ప్రాంతంలో ఒక ప్రచారం జరుగుతున్నది. మాకు రావాల్సిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం కచ్చితంగా జనాభా నిష్పత్తి ప్రకారం 40శాతం రావాలని, అన్ని రకాల అభివృద్ధి పనుల్లో మాకు రావలసిన వాటాను ప్రభుత్వం పూర్తిగా ఇవ్వాలని కోరుతున్నాను. ఈ రకంగా ప్రాంతీయ అసమానతలు లేకుండా చేయాలని కోరుతున్నాను. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినపుడు ఏర్పడుతుంది కానీ అభివృద్ధి విషయంలో మాత్రం మా వెనకబడ్డ తెలంగాణ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు దృష్టి పెట్టాలి. ముఖ్యంగా గౌరవ ముఖ్యమంత్రి గారు దానిపై దృష్టి కేంద్రీకరించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

తీవ్రవాద ప్రాబల్య ప్రాంతాలుగా తెలంగాణ జిల్లాలను గుర్తించడంలో ఈ ప్రభుత్వం ప్రయత్నం చేసినందుకు ముఖ్యమంత్రి గారిని అభినందిస్తున్నాను. అలా గుర్తించినందువల్ల కేంద్ర ప్రభుత్వం నుంచి

నిధులు వస్తాయి. విద్యావకాశాలు, ఆసుపత్రులు అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుందని తెలియజేస్తున్నాను. ముఖ్యమంత్రి గారికి చాలా పెద్ద మనసు ఉంది. ఆ పెద్ద మనసుతో ఇక ముందు కూడా ఆలోచించాలి. తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున లేవడానికి 14ఎఫ్ నిబంధన ప్రధాన కారణమైంది. ఆ నిబంధనను తొలగించడంలో ప్రభుత్వం, ముఖ్యమంత్రి గారు తీసుకొన్న చొరవకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఆరోగ్య రంగం పట్ల కూడా ఈ ప్రభుత్వం తీసుకొన్న చొరవ నభూతో నభవిష్యతి అన్న విధంగా ఉంది. ఒకవైపు కార్పోరేట్ ఆసుపత్రులకు వెళ్లి వైద్యం చేయించుకోలేని గ్రామీణులకు, నిరుపేదలకు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి అందరికీ మంచి వైద్యం అందించే కార్యక్రమంతోబాటు, గ్రామీణ ప్రాంతాలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను అప్‌గ్రేడ్ చేయడానికి వైద్య సిబ్బందిని పెంచడానికి చర్యలు తీసుకొన్నందుకు ముఖ్యమంత్రి గారిని అభినందిస్తున్నాను. గతంలో కొన్ని వ్యాధులకు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా కవరేజ్ లేకపోతే, నిరుపేదలు తమకున్న ఎకరం, రెండెకరాల భూమిని అమ్ముకొని వైద్యం చేయించుకొని బతికినంత కాలం ఎందుకు బతికామా అని ఇబ్బంది పడే పరిస్థితుల్లో స్వర్గీయ రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి కొంత విరివిగా ఇచ్చే పరిస్థితి ఉండేది. గత కొంత కాలంలో మారిన ఆర్థిక పరిస్థితుల వల్ల విరివిగా కేటాయించలేకపోయినా ప్రస్తుత ముఖ్యమంత్రి గారు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి విరివిగా నిధులను ఇచ్చినందుకు ముఖ్యమంత్రిగారిని, ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. రాష్ట్ర గవర్నర్ శ్రీ నరసింహన్ గారు ఉభయసభలను ఉద్దేశించి మాట్లాడినందుకు వారికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని నేను పూర్తిగా బలపరుస్తూ మాట్లాడేందుకు నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు మరొకసారి కృతజ్ఞతలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

డా.జయప్రకాశ్ నారాయణ (కూకట్‌పల్లి)ః అధ్యక్షా, ప్రతి ఏడాది ఆనవాయితీగా వచ్చే రాజ్యాంగబద్ధమైన ప్రక్రియ గవర్నర్ గారి ప్రసంగం. పాపం గవర్నర్ గారి ప్రసంగంలో ఒక్క అక్షరం కూడా ఆయన సొంతంగా ఉండదు, ఒక్క కామా కూడా మార్చడు. పూర్తిగా ప్రభుత్వం ఆయన చేత పలికించే అవాస్తవాలు.

(అధికార పక్ష సభ్యులచే అంతరాయం)

చెబుతాను, ఏవి అవాస్తవాలో, ఏవి వాస్తవాలో చెబుతాను. తొందరపడవద్దు. తినబోతూ రుచి ఎందుకు? అలాగే చీఫ్ విప్ గారి నోటితో చిలక పలుకులు పలికించారు. ఎక్కడైనా సరైన నిజాయితీ ఉంటుందా, విశ్లేషణ ఉంటుందా అని చూశాను. ఈ ప్రభుత్వం ప్రతి రోజూ మాది రైతు ప్రభుత్వమని, వ్యవసాయం దండగ అనే వ్యవస్థ నుంచి వ్యవసాయం పండగగా చేశామని చెప్పుకొంటున్నది. భారతదేశంలో ఎక్కడా లేని పన్ను............

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: జయప్రకాశ్ నారాయణ్ గారూ, ఒక్క నిమిషం కూర్చోండి.

శ్రీ ద్రోణంరాజు శ్రీనివాసరావు (విశాఖపట్నం-దక్షిణం): అధ్యక్షా, మా గౌరవసభ్యులు గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని అభినందిస్తూ ప్రతిపాదించారు. దానిని సమర్థించడానికి ఇచ్చే అవకాశం కూడా మా పార్టీ సభ్యులకు కల్పించవలసిందిగా కోరుతున్నాను. వారి ఉపన్యాసానికి అంతరాయం కలిగించినందుకు క్షమించమని కోరుతున్నాను.

శ్రీ ఎం.రాజేశ్ కుమార్(చింతలపూడి): అధ్యక్షా, గవర్నర్ గారు ఉభయసభలను ఉద్దేశించి చేసిన ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మాట్లాడే అవకాశం నాకు కల్పించినందుకు గౌరవ సభాపతి గారికి, ముఖ్యమంత్రి గారికి, ఈ సభలో ఉన్న సభ్యులందరికీ, సభలో లేని సభ్యులందరికీ కూడా నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. గవర్నర్ గారి ప్రసంగంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం నుంచి చేసిన కార్యక్రమాల వల్ల రాష్ట్ర జనాభాకు మేలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పథకాలతోబాటు పూర్తి పారదర్శకమైన, వేగవంతమైన పరిపాలన రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అందించిందనే విషయాన్ని స్పష్టంగా చెప్పడం జరిగింది. గత రచ్చబండ కార్యక్రమంలో ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ ఫలాలను ఒకసారి గుర్తు చేసుకోవాలి. పెన్షన్ల విషయానికి వస్తే, రాష్ట్రంలో ఎనిమిది లక్షల మంది పేదలకు పెన్షన్లు మంజూరు చేయడం జరిగింది. మన రాష్ట్రంలో ఈ మధ్య కాలంలో ఎన్నడూలేని విధంగా 30 లక్షల కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసి పేద వర్గాల వారికి పంపిణీ చేయడం జరిగింది. వాటితోబాటు ఇళ్లు, ఇళ్ల స్థలాల విషయానికొస్తే, దాదాపు 36 లక్షల కొత్త ఇళ్లు కేటాయించడమనేది ఎన్నడూ జరగలేదు. భారతదేశ చరిత్రలో కేవలం మన రాష్ట్రంలోనే అత్యధికంగా ఇళ్లు కేటాయించినందుకు, మన రాష్ట్రం భారతదేశంలో మొదటి స్థానంలో ఉన్నందుకు యువ శాసనసభ్యునిగా నేను గర్వపడుతున్నాను. దీనికి కారణమేమంటే మన రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల నిర్మాణానికి మంజూరు చేసిన మొత్తాన్ని పెంచడం. పెరిగిన రేట్ల ప్రకారం పేద వర్గాలవారికి మంజూరు చేసే మొత్తాన్ని మన ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డిగారు రూ.65,000 పెంచడం. అలాగే మిగిలిన వర్గాల పేదలకు కూడా రూ.45,000 వరకు పెంచడంవల్ల ఇళ్లు అత్యధికంగా మన రాష్ట్రంలోనే కట్టుకోవడానికి మంచి అవకాశం ఈ ప్రభుత్వం పేద వర్గాల వారికి కల్పించిన మాట వాస్తవం. అంతే కాకుండా వీటితోబాటు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ రంగంలో రచ్చబండ కార్యక్రమంలో దాదాపు 50 లక్షల కుటుంబాలను ఆర్థికపరంగా ఆదుకుందనే విషయం చెప్పడానికి నేను గర్వపడుతున్నాను. గత సంవత్సరం ప్రకృతి వైపరీత్యాల వలన వ్యవసాయ రంగం, రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకోవాల్సిన అవసరముంది. దాదాపు ఆరు ఎదురుదెబ్బలు రైతులకు తగలడం జరిగింది.

ఉ.11.20

మన రాష్ట్రంలో మన ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి గారు తీసుకున్న నిర్ణయాల వల్ల రైతాంగానికి ఇచ్చిన సంక్షేమ కార్యక్రమాలు, వ్యవసాయ రంగాన్ని దృష్టిలో పెట్టుకుని చేసినటువంటి విప్లవాత్మకమైన కొన్ని నిర్ణయాల వల్ల రైతులు గానీ, వ్యవసాయం గానీ బాగుందని చెప్పడానికి గర్వపడాల్సిన అవసరం ఉంది. ఎందుకు చెబుతున్నానంటే ఇన్‌పుట్ సబ్సిడీల విషయంలో గతంలో ఎన్నడూ లేని విధంగా పెద్ద యెత్తున ఇన్‌పుట్ సబ్సిడీలు అన్ని పంటలకు పెంచడం జరిగింది. వాటితోబాటు పంట నష్టానికి ఇన్సూరెన్సు ఇచ్చే విషయంలో గతంలో ఒక మండలాన్ని యూనిట్‌గా తీసుకునే వారు. కానీ ఇప్పుడున్న పరిస్థితుల్లో మండలాన్ని ఒక యూనిట్‌గా కాకుండా, విలేజ్‌ను ఒక యూనిట్‌గా తీసుకున్నటు వంటి రాష్ట్రాలను పరిగణనలోకి తీసుకుంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొట్ట మొదటి స్థానంలో ఉందని చెప్పడానికి మరలా గర్వపడాల్సిన అవసరం ఉంది. ఇది మా ప్రభుత్వం, మా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రాష్ట్రంలో అధికారంలో ఉండటం వలన రైతుల ప్రభుత్వంగా ఈ కార్యక్రమాలన్నీ చేపట్టడం వలన ఇన్సూరెన్సుల విషయంలో ఒక విలేజీని ఒక యూనిట్‌గా తీసుకోవడం జరిగింది. అంతేకాకుండా రైతాంగానికి ఇచ్చే సబ్సిడీలన్నీ పెద్దయెత్తున పెంచడం జరిగింది.

గతంలో ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి గోడౌన్లు సరిపోలేదని చాలా మంది రైతులు ఇబ్బందులు పడిన మాట వాస్తవం. ఇవన్నీ కూడా దృష్టిలో పెట్టుకున్న ఈ రాష్ట్ర ప్రభుత్వం, మా ముఖ్యమంత్రి గారు కేవలం 40 లక్షల మెట్రిక్ టన్నుల కెపాసిటీ గల గోడౌన్లు మాత్రమే ఉంటే, ఒక్క సంవత్సరంలో గోడౌన్ల స్టోరేజీ సామర్థ్యాన్ని దాదాపు 24 లక్షల మెట్రిక్ టన్నులకు పెంచాలనే ప్రతిపాదనతో, వాటితో పాటు 14 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యానికి సరిపడా ఇప్పటికే గోడౌన్ల నిర్మాణం మొదలు పెట్టడం జరిగింది. వచ్చే సంవత్సరంలో 24 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని నిల్వ చేసేందుకు గోడౌన్ల సదుపాయం కల్పించడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం గోడౌన్ల నిర్మాణం చేపట్టి ఈ రాష్ట్రంలో పండిన ధాన్యానికి భద్రత కల్పించే విషయంలో ముందుందనే విషయాన్ని గుర్తు చేసుకోవలసిన అవసరం ఉంది. రైతాంగానికి సంబంధించి గానీ, వ్యవసాయ రంగానికి సంబంధించి గానీ గతంలో మనకున్న పరిస్థితి, ఇప్పుడున్న పరిస్థితి, గత సంవత్సరం నుంచి జరుగుతున్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకుంటే ఈ రోజు మొక్కజొన్న పండించే రాష్ట్రాల్లో మొట్ట మొదటి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అని చెప్పడానికి గర్వపడుతున్నాను. ఎందుకంటే మొక్కజొన్న పంటకు సంబంధించి గతంలో ఎన్నడూ డ్రిప్‌లకు గానీ, స్ప్రింక్లర్‌లకు గానీ ఎక్కడా కూడా సబ్సిడీలు ఇచ్చిన దాఖలాలు లేవు. మా ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి గారు పశ్చిమ గోదావరి జిల్లాకు వచ్చిన తరువాత అక్కడున్న రైతాంగం అంతా మీరు ఈ పంటలకు సబ్సిడీ ఇవ్వండి, దానికి సంబంధించి డ్రిప్ ఇరిగేషన్ కల్పించండి అని అడిగినప్పుడు సహృదయులైనటువంటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి గారు మొక్కజొన్న పంటకు సంబంధించి ఇచ్చిన డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ ఇరిగేషన్ సదుపాయం వల్ల ఈ

రోజు ఈ దేశంలోనే ఈ రాష్ట్రాన్ని ప్రథమ స్థానంలో నిలిపిన ఘనత మా కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని చెప్పడానికి మాకేమాత్రం సంకోచం లేదు.

అంతేగాకుండా ధాన్యం విషయంలో మన రాష్ట్రం దేశంలోనే రెండవ స్థానంలో ఉందని చెప్పుకోవడానికి మాకేమాత్రం సంకోచం లేదు. అంతేకాకుండా కాటన్ విషయంలో బీటీ కాటన్‌ను మన రాష్ట్రానికి తీసుకుని వచ్చి విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకోవడం వలన ఈ రోజు దేశం మొత్తం మీద మనం మూడవ స్థానంలో ఉన్నాం. అంతే కాకుండా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ఇచ్చే పంట రుణాల విషయంలో దాదాపు రూ.31,000 కోట్లను మన రాష్ట్రానికి తీసుకుని వచ్చి మన రైతులకు అందించి ఈ దేశం మొత్తం మీద మన రాష్ట్రాన్ని మొట్టమొదటి స్థానంలో నిలిపిన ఘనత మన కాంగ్రెస్ ప్రభుత్వంకే దక్కుతుందని చెప్పడానికి సంకోచం లేదు. పంట రుణాల మీద ఇచ్చే వడ్డీ విషయం పరిగణనలోకి తీసుకుంటే దేశంలో ఎక్కడా లేని విధంగా ఒక్క మన రాష్ట్రంలోనే లక్ష రూపాయల వరకు జీరో వడ్డీకే రుణాలు ఇచ్చారు. మీరు రుణాలు తీసుకోండి, వడ్డీలు కట్టవలసిన అవసరం లేదు, మీ వడ్డీలన్నీ కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వమే కడుతుందని చెప్పి దాదాపు లక్ష రూపాయల వరకు వడ్డీ లేని రుణాలు అందించిన రాష్ట్రం భారత దేశంలో ఎక్కడా లేదు. ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే మా ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి గారి ఆధ్వర్యంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న విప్లవాత్మకమైన మార్పుల వల్ల ఈ రోజు జీరో వడ్డీకే పేద వర్గాలకు రుణాలు అందించగలుగుతున్నాం.

అటు రైతులు, ఇటు రైతు కూలీలకు సంబంధించి గ్రామీణ ప్రాంతాలలో ఉండేటువంటి టెనెంట్ ఫార్మర్స్‌కు సంబంధించి తీసుకున్నటు వంటి ఒక విప్లవాత్మకమైన నిర్ణయం, భారత దేశంలో ఎన్నడూ లేనటువంటి నిర్ణయం ఏమంటే టెనెంట్ ఫార్మర్స్‌కు కూడా లోన్లు ఇవ్వాలి, వాళ్లకు కూడా సబ్సిడీలు ఇవ్వాలి, వాళ్లను కూడా ఆదుకోవాలని, సాగు రైతులకు రక్షణ హస్తం అందించాలని కాంగ్రెస్ పార్టీ ఒక స్నేహ హస్తం వాళ్లకు అందించి వాళ్లందరికీ ప్రత్యేకమైన చట్టాన్ని తీసుకువచ్చిన ఘనత కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వానికే దక్కుతుందని ఘంటా పథంగా చెబుతున్నాం. పేద వర్గాల కుటుంబాలకు కడుపు నిండా భోజనం పెట్టాలనే ఏకైక నిర్ణయంతో వాళ్లందర్నీ ఆదుకోవాలనే నిర్ణయంతో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఒక రూపాయికే కిలో బియ్యం ఇస్తున్నది. అధ్యక్షా, ఒక రూపాయి బిళ్ల తీసుకొని ఒక స్కూలు పిల్లాడిని స్కూలుకు వెళ్లమంటే పిల్లలెవ్వరూ బడికి వెళ్లే పరిస్థితి లేదు. ఎందుకంటే రూపాయికి కనీసం చాక్లెట్ కూడా రాదని అనుకునే పరిస్థితుల్లో మేం రూపాయికే కిలో బియ్యం ఇస్తాం, పేద కుటుంబాలన్నింటికీ భోజనం పెడతామనే ప్రభుత్వం మాది. ఇటువంటి ప్రభుత్వంలో శాసన సభ్యుణ్ణి అయినందుకు గర్వ పడుతున్నానని ఈ సందర్భంగా మీ దృష్టికి తీసుకు వస్తున్నాను.

(ఈ సందర్భంలో అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

ప్రధాన ప్రతిపక్ష నేతకు పిల్లనిచ్చిన మామ రెండు రూపాయలకే కిలో బియ్యం పథకాన్ని ప్రవేశపెడితే, ఆ మామని వెన్నుపోటు పొడిచి, అధికారంలోకి వచ్చిన వ్యక్తి మామ పెట్టిన పథకం బాగలేదు, దాని వల్ల రాష్ట్ర ఖజానాకు గండి పడుతుందని ఒకసారి ట్యాక్సులు పెంచారు, మరొకసారి ట్యాక్సుల వల్ల కూడా రావట్లేదు అందరూ మద్యం త్రాగండని చెప్పి మద్యపాన నిషేధాన్ని ఎత్తివేసిన వ్యక్తి, బెల్టు షాపులకు అనుమతిచ్చిన వ్యక్తి, అటువంటి వ్యక్తి ఈ రోజు రూపాయికే కిలో బియ్యం ఇస్తున్న ఈ ప్రభుత్వం గురించి వ్యాఖ్యలు చేయడం ఘోరమైన విషయం.

అధ్యక్షా, మీకు ఒక్క విషయం స్పష్టంగా చెప్పదలచుకున్నాను. అన్నం అంటే పరబ్రహ్మ స్వరూపమని ఈ రాష్ట్ర ప్రజలు అంటారు. అటువంటి పరబ్రహ్మ స్వరూపమైనటు వంటి ఈ రూపాయికి కిలో బియ్యం పథకం గురించి కూడా నీచమైన వ్యాఖ్యలు చేస్తున్నారంటే, బ్రహ్మ గురించి కూడా వ్యాఖ్యలు చేసేటటువంటి వ్యక్తులు ఈ ప్రతిపక్షానికి చెందిన వ్యక్తులని చెప్పడానికి నేను ఏ మాత్రం సంకోచించడం లేదు. అంతే కాకుండా ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా, ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న కార్యక్రమం ఏమంటే ఒక బిడ్డ కడుపులో వుండగానే ఆ తల్లికి మంచి భోజనం అందించాలి, పౌష్టికాహారాన్ని అందించాలి అని 'మాతా శిశు సంక్షేమ కార్యక్రమం' ద్వారా పౌష్టిక ఆహారం అందిస్తున్నాం. అంతే కాకుండా ఆ బిడ్డను ప్రసవించిన తరువాత ఆ బిడ్డ ఆలనా పాలనా చూసుకోవడానికి అంగన్‌వాడీ కార్యకర్తల ద్వారా ఆ బిడ్డను స్కూలుకు తీసుకు వెళ్లి, భోజనం పెట్టి, విద్యాబుద్ధులు నేర్పించి, మంచి న్యూట్రిషన్ ఫుడ్‌తో పాటు మంచి మెడిసిన్ కూడా ఇస్తున్న ప్రభుత్వం ఈ ప్రభుత్వం. అంతేగాకుండా బిడ్డ కొద్దిగా పెరిగి పెద్దయిన తరువాత ప్రభుత్వ పాఠశాలకు పంపించి ఉచిత బట్టలు, ఉచిత పాఠ్యపుస్తకాలు వీటన్నింటితో పాటు పౌష్టికాహారాన్ని మధ్యాహ్న భోజన పథకం ద్వారా చిన్న పిల్లలందరికీ ఇస్తూ పెద్ద యెత్తున ఈ కార్యక్రమాన్ని కూడా అమలు చేస్తున్నది ఈ ఒక్క రాష్ట్రంలోనే. అదే పిల్లలు కొంచెం పెద్ద వాళ్లైన తరువాత, స్కూలు నుంచి కాలేజీకి వచ్చిన తరువాత తల్లిదండ్రులు ఎక్కడ పిల్లల్ని చదివించుకోలేరోనని ఆ బాధ్యత కూడా మా ప్రభుత్వం భుజాన వేసుకుని, మా ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి గారు ఇంటర్మీడియట్ పూర్తయిన తరువాత మీరు ఇంజనీరింగ్, మెడిసిన్ మరి ఏ ఇతర కోర్సులైనా చేసుకోండి మేం మీకు అండగా ఉంటామని, తల్లిదండ్రులు చదివించ లేకపోయినా పెద్ద మనస్సుతో మేం చదివిస్తామని చెప్పడమే కాకుండా ఈ రాష్ట్ర ప్రభుత్వం వాళ్ల చదువులు పూర్తైన తరువాత వాళ్లను ఎక్కడా వదిలి పెట్టడంలేదు. చదువుకున్న తరువాత వాళ్లు ఏం చేస్తున్నారు, వాళ్లకు ఉద్యోగాలు ఉన్నాయా, లేవా, తల్లిదండ్రులు మీ మీద పెట్టుకున్న ఆశలు మీరు నెరవేస్తున్నారా, లేదా అని వాళ్లకు 'రాజీవ్ యువ కిరణాలు' కార్యక్రమం ద్వారా దాదాపు లక్షా పదహారు వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చే భరోసా కల్పించారు.

ఇప్పటి వరకూ మన రాష్ట్రంలో కేవలం పది లక్షల ఉద్యోగస్తులు మాత్రమే ప్రభుత్వంలో ఉన్నారు. అధ్యక్షా, కేవలం ఒకే ఒక్క సంవత్సరంలో లక్షా పదహారు వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత ఈ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి గారికే దక్కుతుందని చెప్పడానికి మాకెందుకు సంకోచం అధ్యక్షా! బిడ్డ కడుపులో ఉండగానే ఆ బిడ్డకు రాజీవ్ యువ కిరణాల ద్వారా ఉద్యోగాలిచ్చిన ఘనత ఈ రాష్ట్ర ప్రభుత్వానికి దక్కుతుంటే (ప్రధానప్రతిపక్షాన్ని ఉద్దేశించి) బిడ్డ కడుపులో ఉంటే ఆ బిడ్డ నెత్తిన పది వేల రూపాయలు అప్పు పెట్టి బయటకు వెళ్లి పోయిన నీచ సంస్కృతి వాళ్లకుందని చెప్పడానికి కూడా మాకేమాత్రం సంకోచం లేదు.

ఉ.11.30

అంతేగాకుండా వీటన్నింటితోబాటు, రాజీవ్ యువ కిరణాల కార్యక్రమంతో బాటు ఈ రాష్ట్ర ప్రభుత్వం ఈ మధ్యనే కొత్తగా తీసుకున్నటువంటి నిర్ణయాలకు సంబంధించి, ఏవైతే సంక్షేమ కార్యక్రమాలున్నాయో వాటికి సంబంధించి గాని, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి చెప్పాలంటే ఏదైతే మా చీఫ్ విప్ గండ్ర వెంకటరమణా రెడ్డి గారు చెప్పారో, వాటికి సంబంధించి ఏ రాష్ట్ర ప్రభుత్వానికైనా భూములిచ్చుకుని పేపర్లలో ఫోటోలు వేయించుకోవడం పరిపాటి అయిపోయింది. కానీ మా ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి గారు మాత్రం వారికిచ్చిన భూములు సాగులో వున్నాయా, లేవా, వాళ్లు ఆ భూములను సాగు చేసుకుంటున్నారా, లేక ఇంకా రైతు కూలీలుగానే మిగిలిపోయారా అన్నది చూసుకుని, వారందర్నీ కూడా రైతులుగా మార్చాలని దాదాపు లక్ష కోట్ల రూపాయలతో పది లక్షల ఎకరాలు సాగులోకి తెచ్చేలా 6 లక్షల ఎస్సీ, ఎస్టీ కుటుంబాలను ఆదుకోవాలని వారికిచ్చే రేషన్ కార్డులు, పెన్షన్ కార్డులే కాదు వారికిచ్చే ఆర్థిక వనరులన్నీ కూడా శాశ్వతమైనటువంటివిగా వుండాలనే ఆలోచనతో దాదాపు లక్ష బోర్లు వేయిస్తున్న విషయం వాస్తవం కాదా అని ఈ సందర్భంగా నేను అడుగుతున్నాను.

అంతేకాకుండా మన రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి గతంలో ఎన్నడూ లేని విధంగా దాదాపు ఏడుగురు మంత్రులు క్యాబినెట్లో ఉన్నందుకు ఈ అసెంబ్లీ ఆనందపడుతోంది. అదే ఎస్సీ, ఎస్టీలతో కలిపి చూసుకుంటే 8 మంది మంత్రులతో ఈ అసెంబ్లీ కళకళలాడిపోతోంది. మా ఎస్సీ, ఎస్టీలకు ఎంతో ప్రాధాన్యత కల్పించిన వ్యక్తి మా ముఖ్యమంత్రి అని చెప్పడానికి మాకేమాత్రం సంకోచం లేదు. అంతేగాక డిప్యూటీ సీఎంగా మా వర్గానికి సంబంధించిన వ్యక్తిని ఈ అసెంబ్లీలో కూర్చోబెట్టారంటే అది కూడా మాకు గర్వ కారణం. భవిష్యత్తులో కూడా ఎస్సీ, ఎస్టీలకు పూర్తి ప్రాధాన్యత ఒక్క కాంగ్రెస్ పార్టీలోనే లభిస్తుందనే విశ్వాసం ఈ రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీలందరికీ కూడా వుందని చెప్పడానికి గర్వపడుతున్నాను.

అధ్యక్షా, ఈ అన్ని రంగాలను తీసుకున్నట్లయితే.. మా ముఖ్యమంత్రి గారిని ప్రస్తుతం మహిళలందరూ సొంత అన్నయ్యలా చూసుకుంటున్నారు. ఎందుకంటే గతంలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్ద ఎత్తున ఎంతో చేసినప్పటికీ కూడా మా ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి గారు వచ్చిన తరువాత అయిదు లక్షల రూపాయల వరకు ఉచితంగా వడ్డీలేని రుణాలను ఇస్తున్నారు. మీ కుటుంబాల్లోని పిల్లలకు సంబంధించి మీ పిల్లలను, బిడ్డలను మీరు బాగా చూసుంటున్నారు కాబట్టి మీరు వాళ్లను బాగా చదివించుకోండి, వాళ్లకు విద్యాబుద్ధులు నేర్పించుకోండి, మీ అందరికీ అండగా నేనున్నాను, అన్నయ్యగా నేనున్నానని చెప్పిన వ్యక్తి మా ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి గారు అధ్యక్షా. ఎందుకు చెబుతున్నానంటే, 'స్త్రీ నిధి' కార్యక్రమం ద్వారా దాదాపు వెయ్యి కోట్ల రూపాయల నిధి మహిళల సంక్షేమం కోసం కల్పించిన ఘనత వారిది. ఈ వెయ్యి కోట్లు మీవి, మీకు సంబంధించినవి కాబట్టి మీరు వాడుకోండి అని చెప్పిన ఘనత మా ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి గారికే దక్కుతుందని చెప్పడానికి సంకోచించడం లేదు. అంతేగాకుండా ఈ వెయ్యి కోట్ల రూపాయలు ఖర్చు పెట్టుకోవడానికి, మీరు మాట్లాడుకోవడానికి ఈ రాష్ట్రంలో ప్రతి మండలంలో కూడా ఆ మండలంలో వున్నటువంటి మహిళా గ్రూపులన్నీ కలిసి కూర్చుని మాట్లాడుకోవడానికి నీడ లేదు అనంటే – మీకు నీడ కల్పిస్తాను, మీరు ప్రశాంతంగా కూర్చోండని చెప్పి పాతిక లక్షల రూపాయల వ్యయంతో వారందరికీ 'స్త్రీ శక్తి భవన్లు' కట్టించి దాదాపు 1186 భవనాలను ఈ రాష్ట్రంలో వున్నటువంటి ఎస్సీ, ఎస్టీ గ్రూపుల్లో వున్నటువంటి మహిళలందరికీ కానుకగా ఇవ్వడం జరిగింది. ఈ రాష్ట్రంలో వున్నటువంటి ఎస్‌హెచ్‌జి గ్రూపుల్లో వున్న మహిళలందరూ మా ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి గారిని సొంత అన్నయ్యలా చూసుకుంటున్నటువంటి విషయం గురించి గవర్నర్ గారి ప్రసంగంలో వారు ముఖ్య భాగంగా చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

అంతేగాకుండా పారిశ్రామిక రంగం విషయంలో మనం ఒక విషయాన్ని గుర్తుంచుకోవాలి. మన రాష్ట్రంలో వున్నటువంటి యాజిటేషన్స్, కరువు పరిస్థితులు ఏవైతే వున్నాయో వీటన్నింటిని చూసిన తరువాత ఏ వ్యక్తి కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఆలోచించే తరుణంలో, ఈ దేశంలో గాని, రాష్ట్రంలో గాని దాదాపు 18 దేశాలకు సంబంధించి పార్టనర్‌షిప్ సమ్మిట్‌ని హైదరాబాదులో జరిపించి, ప్రపంచ దేశాల్లో వున్నటువంటి పెట్టుబడిదారులందర్నీ కూడా మన రాష్ట్రానికి తీసుకువచ్చి 6 లక్షల 24 వేల కోట్ల రూపాయలను మన రాష్ట్రానికి పెట్టుబడుల రూపంలో తీసుకువచ్చి దాదాపు ఏడు లక్షల ఉద్యోగాలు ప్రైవేటీకరణ ద్వారా వాళ్లందరికీ కల్పించాలని ప్రయత్నం చేసిన మహా వ్యక్తి మా ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి గారని చెప్పడానికి మాకేమాత్రం సంకోచం లేదు. ఈ రాష్ట్రంలో గాని, ఈ దేశంలో గాని తీసుకున్నట్లయితే పారిశ్రామిక పెట్టుబడులు కేవలం 7.1 శాతంగా వుంటే, అదే మన రాష్ట్రంలో పారిశ్రామిక పెట్టుబడులు 9.22 శాతంగా వున్నాయంటే, మన రాష్ట్రానికి పారిశ్రామికంగా కూడా ఎదురుదెబ్బలు

తగులుతున్నప్పటికీ ఆ ఎదురుదెబ్బలు తట్టుకుని అధిక శాతంతో మన రాష్ట్రాన్ని పారిశ్రామికంగా నిలిపింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం, మా ముఖ్యమంత్రి గారని చెప్పడానికి మాకేమాత్రం సంకోచం లేదు.

అంతేగాకుండా, ఇప్పుడు తీసుకున్నటువంటి క్రొత్త నిర్ణయాలు చూస్తే నేను చదువుకునే రోజుల్లో ఒక క్యాస్ట్ సర్టిఫికెట్ కావాలన్నా, ఒక డేటాఫ్ బర్త్ సర్టిఫికేట్ కావాలన్నా మా నాన్న గారు మమ్మల్ని తీసుకువెళ్లి ఎమ్మార్వో ఆఫీసు చుట్టూ తిప్పేవాళ్లు. ఆ రోజున్నటువంటి పరిస్థితులు...

MR.DEPUTY SPEAKER: Rajesh kumar Garu.. Please conclude.

శ్రీ ఎం. రాజేష్ కుమార్ః అధ్యక్షా.. ఒక్క నిమిషం. దీనికి సంబంధించి ఇప్పుడు 'మీ సేవా' అనే కార్యక్రమం ద్వారా ఎవ్వరూ కూడా ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన పని లేదు. ప్రతి సంవత్సరం రెండు కోట్ల మంది అప్లికేషన్లు పెట్టుకుంటుంటే ఈ రెండు కోట్ల మందికి కూడా మీ ఇంటికే తీసుకువచ్చి అవసరమైన సర్టిఫికెట్లు మేం ఇస్తామని చెప్పి, దరఖాస్తు చేసుకున్న ప్రతిఒక్కరికీ కూడా 24 గంటల్లోనే సర్టిఫికెట్లు ఇప్పించాలన్న ఉద్దేశంతో మీ సేవా కార్యక్రమం ప్రవేశపెట్టడం జరిగింది.

ఇన్ని సంక్షేమ కార్యక్రమాలు ఈ రాష్ట్రంలో జరుగుతూ వుంటే ఇంకొక చిన్న విషయాన్ని కూడా మీ దృష్టికి తీసుకువస్తున్నాను. దేశంలో గాని, రాష్ట్రంలో గాని అవినీతి గురించి మీకందరికీ తెలుసు అధ్యక్షా. ఏదైనా ఒక ఆఫీసు మెట్టు ఎక్కాలన్నా, ఎవరైనా ఒక వ్యక్తితో మాట్లాడాలన్నా కొద్దిగా తెల్ల చొక్కాలు వున్న వాళ్ల గురించి, లేకపోతే జేబు ఎత్తుగా వున్న వాళ్లతో మాట్లాడవలసి వస్తుందేమోనని తటపటాయించే పరిస్థితుల్లో అవినీతిని అరికట్టాలని చెప్పి ఈ మధ్య కాలంలో, ఈ రాష్ట్రంలో జరుగుతున్న నిర్ణయాలు గాని, తీసుకున్నటువంటి నిర్ణయాలు గాని పరిగణనలోకి తీసుకుంటే ఈ రాష్ట్రానికి సంబంధించి ఇప్పుడు జరుగుతున్న ఏసీబీ దాడులు గాని, సీబీఐ దాడులు గాని నిష్పక్షపాతంగా జరిగేలా, అవినీతికి వ్యతిరేకంగా పోరాడుతున్నటువంటి ముఖ్యమంత్రి మా ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి గారని సగర్వంగా చెప్పుకుంటున్నాము. భవిష్యత్తులో కూడా ఈ రాష్ట్రాన్ని అవినీతి రహిత రాష్ట్రంగా చేయగలిగిన సత్తా కలిగిన ఏకైక వ్యక్తి ఈ రాష్ట్రానికి సంబంధించినటువంటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి గారని చెప్పడానికి నాకు ఏ మాత్రం సంకోచం లేదు. ఇన్ని సంక్షేమ కార్యక్రమాలు, ఇన్ని అభివృద్ధి కార్యక్రమాలు, వేగవంతమైన పరిపాలన, పారదర్శకత్వంతో వున్న పరిపాలన, అవినీతి రహిత పరిపాలన ఈ రాష్ట్రంలో అందిస్తున్నారనే విషయాన్ని గవర్నర్ గారు వారి ప్రసంగ పాఠంలో చెప్పినందుకు వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుకుంటూ, ఇంతటి చక్కని అవకాశాన్ని మాకు కల్పించిన మీ అందరికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు చెబుతూ, నా చింతలపూడి నియోజకవర్గ ప్రజలందరికీ ప్రత్యేకమైన అభినందనలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను అధ్యక్షా.

MR. DEPUTY SPEAKER: Now, The House is adjourned for Tea Break for 10 minutes.

**(The House then adjourned for Tea Break at 11.38 a.m. for 10 Minutes.)**

మ. 12-10

( The House reassembled at 12-10 noon. Mr. Speaker in the Chair.)

## 2012-2013 ఆర్థిక సంవత్సరానికి వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) సమర్పణ

**(అనుబంధం తెలుగు, ఇంగ్లీషు)**

( T.D.P.Members stood in their seats showing placards to the Chair and shouting slogans)

MR. SPEAKER : Please sit down. Now the Minister for Finance will present the Annual Financial Statement ( Budget ) for 2012-2013.

MR. SPEAKER : We thank the Minister for Finance for presenting the Annual Financial Statement (Budget) for the year 2012-2013.

Now the House is adjourned to meet again on Tuesday the 21st February, 2012 at 9-00 a.m.

(At 1.41 p.m. the House was adjourned to meet again at 9-00 a.m. on Tuesday the 21st day of February, 2012.)